# బతుకమ్మ

8 డిసెంబర్ 2024


## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



క్విక్ కామర్స్.. మేలా? కీడా?

క్విక్ కామర్స్ వల్ల మన జీవనశైలి ఎలా మారబోతున్నది. వీటితో అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడం సరే... ఆర్థిక రంగం నుంచి సామాజిక బంధాల వరకూ వీటి ప్రభావం ఎలా ఉండబోతున్నది? వీటి దెబ్బకు కిరాణా షాపులు మూతబడిపోతాయా?

8




7 నయా మాల్



14 విత్తులోనే ఉంది భవిష్యత్తు

16 కథ..

24 జాయ సేనాపతి..

కార్వాన్ కబుర్లు



31


హవ్వ!

## నిజం లేని ఇజం



**చరిత్రను** పరిశీలిస్తే.. వ్యక్తితో మొదలయ్యే ఇజాలు కొన్ని కనిపిస్తాయి. వ్యవస్థను బాగుపర్చడానికే పుట్టిందని చెప్పుకొనే ఇజాలు ఇంకొన్ని ఉంటాయి. కాస్తోకూస్తో నిజం ఉన్న ఇజాలే కాలప్రవాహంలో నిలవలేకపోయాయి. కానీ, ఇటీవల ఓ ఇజం మాత్రం తెగ ఇబ్బందిపెట్టేస్తుంది. భ్రమలో పుట్టిన ఆ ఇజం పరిధి గజంలోపే! కానీ, ప్రపంచాన్ని కుదిపేంతటి శక్తియుక్తులు తన ఇజానికి ఉన్నాయని ఆ ఇజానికి పురుడుపోసిన వ్యక్తి భావించడం హాస్యాస్పదం. ఆయనగారి చేష్టలు చూస్తే అలా అనుకునే రకం కూడా కాదనిపిస్తుంది. ఎందుకంటే చాలా కాలం తన పరిధిలో తాను, తన ఇష్టం వచ్చినట్టు తాను కాలం గడిపాడు. అలాంటి అతణ్ని ప్రపంచానికి కొత్తగా పరిచయం చేసింది సోషల్ మీడియానే! సామాజిక మాధ్యమాల్లో ఆయన విపరీతంగా స్పందించినా, వింతగా కామెంట్ చేసినా ఆ పూటకు సంచలనం అయ్యేదంతే! కానీ, అతగాడి ఇజాన్ని చూపించడమే పెట్టుబడిగా, యూట్యూబ్ హిట్ల కోసం కొందరు యాంకర్లు చేస్తున్న ప్రచారం విడ్డూరంగా తయారైంది. మాఫియా సినిమాలు తీయడంలో ఒకప్పుడు దిట్ట అనిపించుకున్న ఆ ఇజ పురుషుణ్ని తెగ పొగుడుతూ యాంకర్లు పరవశించిపోతుంటారు. బురిడీ బాబాలకు బాకా ఊదే భక్తుల కన్నా విపరీతంగా ప్రవర్తిసుంటారు వీళ్లు. యాంకర్లు అడిగిందే తడవుగా నిజానిజాలతో సంబంధం లేకుండా తన ఇజాన్ని ప్రదర్శిస్తుంటాడు ఆయన. మాఫియా నీడలో ఆపరేషన్లు, సెటిల్మెంట్లు, దందాలు అన్నీ ఎలా జరుగుతాయో విస్పష్టంగా గుట్టు విప్పుతుంటాడు. ఎవరు ఎవరిని పిలిచించి, ఎక్కడ కలిసింది, ఎందుకు మాట్లాడింది... అన్నీ చెప్పేస్తుంటాడు. ఇతగాడి ధోరణి చూస్తుంటే.. ముంబయి పోలీసుల మీద జాలి కలగకమానదు. గతంలో పెద్దపెద్ద ఆఫీసర్లు, వందల మంది పోలీసులు సదరు మాఫియా డాన్ జాడ కోసం ఎందుకు అంతగా అన్వేషించారో అస్సలు అర్థం కాదు! ఈ ఇజాన్ని పట్టుకొని నిజాలన్నీ కక్కమని వారి శైలిలో అడిగితే సరిపోయేది కదా అన్న అనుమానం కలుగుతుంది. ఆయన నుంచి ఇజాలు సారీ నిజాలు రాబడుతున్నామన్న భ్రమలో ఉన్న యాంకర్లు మాత్రం.. తామేదో సత్యశోధన చేస్తున్నామనీ, తత్వ సాధనలో మునిగిపోయామని ఉబ్బితబ్బిబ్బవ్వడం కొసమెరుపు.

• **కోబ్రా**


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com